# వీడని మమకారం::

రచన:
కుమారి ఎం. రమణమ్మ.

సురేష్ అద్దంముందు నిలుచుని ఈలవేసుకుంటూ తల దువ్వుకుంటున్నాడు. తల దువ్వుకోవడం పూర్తవగానే తన అందాన్ని ఒకసారి పరీక్షగా చూసుకొని,

'అమ్మా కాఫీ! త్వరగా' అని గట్టిగా కేకేశాడు.

'ఇదిగో బాబూ! తెస్తున్నా' అంటూ కాఫీకప్పును సురేష్ కందించింది లక్ష్మి.

అమ్మా, ఏదో పనిలో వున్నట్టున్నావు. కాఫీ నువ్వే తేవాలా? మన రంగన్న చేత పంపలేకపోయేవా?

'పరవాలేదు బాబూ! నాచేతితోనే నీకు కాఫీ ఇస్తే అది నాకు సంతృప్తి.

'కాఫీ సిప్ చేస్తూ ఏమిపిచ్చి, అమ్మ చేదస్తం' అని తల్లి మమకారమునకు మనసులో మురిసిపోయేడు సురేష్.

'అమ్మా! మాధవకోళం తల్లీ, కొంచెం బిచ్చం పెట్టించండి.'

'అబ్బబ్బ! దీనికేమి పనిలేదు అని మనసులో విసుక్కుంటూ, ఏమే నీకు ఎన్నిసార్లు చెప్పేను. రోజూ అబ్బాయి ఆస్పిటలుకు వెళ్ళేసమయంలో రావద్దని. బిచ్చంట బిచ్చం. ఈసారి ఇలా యీ వేళలో వచ్చేవంటే చూసుకో నాగడపలోనికి రానీయను. ఛీ, పాడుశకునం నువ్వూను.

ఈ సంభాషణ విన్న సురేష్ బయటకువచ్చి, 'ఏమిటమ్మా! ఆ ముసలిదాన్ని అలా తిడతావు. పాపం, నీకు దాన్నిచూస్తే జాలివేయటం లేదూ' అంటూ,

ఏ! మామ్మా! తీసుకో అంటూ తన జేబులోనుంచి రూపాయి తీసి ఇచ్చేడు.

నాబాబే! నాతండ్రే! నీవు కలకాలం సుఖముగా వర్ధిల్లాలి నాయనా అంటూ ముష్టిది వెళ్లిపోయింది.

మనం కొందర్ని చూచినప్పుడు ఎప్పుడో ఎక్కడో చూచినట్టు అనుకుంటాము. కానీ ఎప్పుడు చూచేమో! ఎక్కడ చూచేమో! ఎంత ఆలోచించినా అంతుపట్టదు. కానీ మనము వార్ని చూడగానే ఒకవిధమయిన అవ్యక్త భావం పొడసూపుతుంది. దీన్నే మనపెద్దలు పూర్వజన్మ అనుబంధం యంటారు, కానీ కొందర్ని చూచినప్పుడు వారు ఎంత హీనస్థితిలోవున్నా సరే మనకు తెలియకుండానే వారిపై మంచి యభిప్రాయము, మమకారం కలుగుతాయి. అలా ఎందుకు కలుగుతాయో చెప్పలేము. సురేష్ యీ రెండోదానికి చెందినవాడు.

ముసలిదాన్ని చూచినప్పుడల్లా సురేష్‌కు తనకు తెలియకుండానే హృదయంలో ఏదో తెలియని ఆనందం కట్టలు త్రెంచుకొని ప్రవహిస్తుంది. ఆముసలిది ఎవరు? దానిమీద తనకు ఎందుకింత ఆపేక్ష యని తనకుతాను ప్రశ్నించుకుంటే జవాబే దొరకదు. దాన్ని తల్లి దూషించినప్పుడల్లా తనహృదయంపై ఎవరో శూలంతో పొడిచినట్లుగా సురేష్ ఫీలౌతాడు. రోజూ ఆముసలిదానికి బిచ్చం వేయందే పంపడు.

♦ ♦ ♦

'బాబూ! ఏమిటలావున్నావు? ఒంట్లో బాగాలేదా' అంటూ అప్పుడే ఆస్పిటలునుంచివచ్చిన డాక్టరు సురేష్‌ని అడిగింది లక్ష్మి.

'ఒంట్లో బాగానే వుందమ్మా.'

'ఒంట్లో బాగుంటే మరి నీముఖము ఎందుకంత వాడిపోయి విచారంగా వుంది?'

'ఆ! ఏమీలేదమ్మా! ఏమిలేదంటూ' నసిగాడు సురేష్.

'లేదు బాబూ, నీవు ఏదో దాస్తున్నావు. నాతో చెప్పు బాబూ' అని ప్రాధేయ పడింది లక్ష్మి.

సురేష్ మౌనంగా వుండడంచూచి,

'నీ విచారానికి కారణం చెప్పకపోతే నామీద ఒట్టే.'

'అమ్మా! అంత ఒట్టెయ్యకమ్మా చెపుతాను' అంటూ చెప్పడం ప్రారంభించేడు.

---

**లో అమలులోకి వచ్చింది. దేశంలో అప్పటికి వున్న పరిశ్రమలు-ఇనుము, ఉక్కు, మోటారు వాహనాలు, నౌకా నిర్మాణం, రైలు ఇంజన్లు విమానాలు, వస్త్రాలు, సిమెంటు, పంచదార-పరిశ్రమలు గరిష్ఠ ఉత్పత్తి సాధించేందుకు వీలుగా వాటిని విస్తృతపరచడం ఈ ప్రణాళిక లక్ష్యం. యంత్రాల ఉత్పత్తి, చమురు ఉత్పత్తి, శుద్ధి, ఎరువులువంటి జరూరుగా అవసరమైన ప్రాతిపదిక పరిశ్రమలకు, నిత్యావాడకం వస్తువుల పరిశ్రమలకు పునాదులు వేయడం కూడా ఈ ప్రణాళికలక్ష్యాలలో ఒకటి.**

అమ్మా, మా ఆస్పిటలుకు ఇద్దరు భార్యాభర్తలు వాళ్ళఅబ్బాయిని తీసికొనివచ్చేరు. ఆ అబ్బాయికి టి. బి. వారు చాలా డబ్బుగలవారు. వారికి సంతానము లేక పోవుటచే ఈ అబ్బాయిని పెంచుకున్నారట. వారికి ఆ అబ్బాయి అంటే ఎంతో ప్రేమట. ఆ అబ్బాయికి చాలా సీరియస్‌గావున్నప్పుడు తీసికొచ్చేరు. ఎలాగైనా బ్రతికించమని నన్ను ప్రాధేయపడ్డారు. నా శాయశక్తుల ప్రయత్నించేను. కాని, ఫలితం శూన్యం. ఆ అబ్బాయి ప్రాణం అనంతవాయువులో లీనమైపోయింది. పాపం, ఆ భార్యాభర్తల దుఃఖము వర్ణించలేనిది. వారిని చూస్తూ వుంటే ఎంతటివారికైనా హృదయం ద్రవిస్తుందమ్మా. అలాంటిబాధ పగవారికి వద్దమ్మా. ఎక్కువమంది పిల్లలున్నవారికైతే ఒకపిల్లాడు పోయినా మరొకపిల్లాడు వున్నాడుకదాయని కొంచెము మనసుకు ఉపశమము కల్గుతుంది. కానీ, పాపం వారికి ఒకే ఒక పిల్లడు. అదైనా పెంచుకున్న కొడుకు. పాపం వారు ఆ పిల్లవాడిని పట్టుకొని ఏడుస్తుంటే చూడలేకపోయేను. చెప్పడం ఆపి, సురేష్ తల్లివంక చూసేడు.

తల్లికి కన్నీరు బుగ్గలమీదుగా సెలయేరుగా ప్రవహించసాగింది.

'అమ్మా! ఏమిటమ్మా! ఏడుస్తున్నావా?'

బాబూ! నీవు ఇలాంటివిషయాలు నాతో ఎప్పుడు చెప్పకు బాబూ అంటూ పైటచెంగుతో కన్నీళ్లు తుడుచుకుంటూ లోనికిపోయింది లక్ష్మి.

తల్లి మనస్తత్వం అర్థంకాక అలాగే నిల్చుండిపోయేడు సురేష్.

'బాబూ సురేష్! మీఅమ్మది జాలిగుండె. పాపం, ఎవరికి కష్టంవచ్చినా చూడలేదు బాబూ అంతే. నీకేసులుగురించి ఆమెకు ఇంకెప్పుడూ చెప్పకు బాబు. నీవు డాక్టరువు. ఎంతో గుండెనిబ్బరము, ధైర్యంగా వుండాలి కాని, ఇలా ప్రతిదానికి ఫీలవకూడదు. అలా బాధపడితే నీవు డాక్టరువృత్తి చేయలేవు. ఎవరికి ఆయుష్షు తీసిపోతే వాళ్లు వెళ్ళిపోతారు. దానికి మనం బాధ్యులం కాము. జబ్బులను నయంచేయడమే డాక్టరు బాధ్యత. వారికి ప్రాణంపోయటం మనచేతులలో లేదు.'

'అవును నాన్నగారు. నిజం చెప్పేరు. నేను మరింకెప్పుడు కేసులగురించి బాధపడను' అని గుండెను దిటవుపరచుకున్నాడు సురేష్.

రాత్రి పదిగంటలయింది.

సురేష్ ప్రక్కమీద మేను వాల్చేడే కాని, అతనిని నిద్రాదేవత ఆహ్వానించలేదు. రేడియోలోని ధ్వని తరంగాలలా మనసులో ఆలోచనలు గుబురుగుబురులుగా రాసాగేయి.

ఆ ముసలిది రోజూ తను ఆస్పిటలుకు వెళ్లేటైములోనే ఎందుకు వస్తుంది? తనను చూచి ఎందుకు అంత సంతోషపడిపోతుంది? సురేష్ మనసులో ప్రశ్నించుకుంటే వాటికి సమాధానాలు దొరకలేదు. తనకుకూడ రోజూ అది రావటం, తను డబ్బులు వేయటం అలవాటు పడిపోవడం మూలంగా దానిమీద తనకు తెలియని ఏదో అభిమానం కల్గుతుంటుంది.

ఇలా ఆలోచిస్తూ సురేష్ నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయేడు.

♦ ♦ ♦

ప్రకృతి చీకటి ముసుగుని తొలగించి, ధవళవస్త్రమును ధరించినట్లుగా భళ్ళున తెల్లవారింది.

కిటికీలోనుండి బాలభాస్కరుని లేతకిరణాలు మీద పడగానే సురేష్ మేల్కొన్నాడు.

సురేష్ త్వరత్వరగా స్నానపానాదులు ముగించి. డ్రస్సు వేసుకొని ఆస్పిటలుకు బయలుదేరేడు.

రాత్రి తొమ్మిదిగంటలసమయం. సురేష్ గాబరాపడిపోతూ ఇంటికి వచ్చేడు.

అమ్మా! ఈవేళ అనుకోనిసంఘటన జరిగిపోయిందమ్మా. రోజూ మనింటికివచ్చే ముసలిది అనుకోకుండా వా కారుక్రింద పడిపోయిందమ్మా. ఇప్పుడు దానికి చాలా సీరియస్‌గా వుంది. నేనే స్వయంగా నా ఆస్పిటల్‌లో చేర్చేనమ్మా. పాపం చాలా బాధపడుతున్నది.

భార్యాభర్తలిద్దరు ఒక్కసారి కరంటు షాక్ కొట్టినవాళ్ళలా అయిపోయి వెంటనే తేరుకొని 'పోన్లేబాబూ! పాపం, ఏంచేస్తాం. దానిరాత అలావుంది. భోజనానికి పద' అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది లక్ష్మి.

సురేష్‌కి భోజనం చేయటానికి మనసొప్పకపోయినను తల్లిమాట కాదనలేక నామమాత్రంగా భోజనమునకు కూర్చున్నాడు.

ప్రక్కగదిలోనుండి వస్తున్నమాటలను శ్రద్ధగా పాఠాలను వినే విద్యార్థిలా వింటున్నాడు.

(తరువాయి 25వ పేజీలో)

(6వ పేజీ తరువాయి)

'ఏమండి! కొంప మునిగిపోయినది. ఆది పడక పడక మన అబ్బాయి కారుక్రిందే పడాలి! కొంపదీసి ఆ ముసలిది నిజం చెప్పేసిందంటే మన అబ్బాయి మనకు దక్కడు.'

'ఒసే! మనఅబ్బాయి ఇంట్లోనే వున్నాడు. ఆమాట మరచిపోయేవా ఏమిటి? అబ్బాయి విన్నాడంటే ఇంకేమైనా వుందా? నువ్వు చెప్పినట్టు కొంపే మునిగిపోతుంది. మన ఊహించుకున్న ఆశాసౌధాలు కూలిపోతాయి.'

'ముసలిది నిజం చెప్పేసిందంటే మనఅబ్బాయి మనకు దక్కడు' ఈమాటే సురేష్ మదిలో మెదలసాగింది.

నాన్నా, అమ్మ, నిజం తెలిసిందంటే మన అబ్బాయి మనకు దక్కడని అంటున్నది. ఆ నిజమేమిటో చెప్పు నాన్నా. చెపితేగాని వీలులేదు. చెప్పవలసినదే అంటూ మొండిపట్టుదల పట్టేడు సురేష్.

రాజశేఖరం, లక్ష్మి వారిమాటలు సురేష్ విన్నాడని తెలిసికొని నిశ్చేష్టులయినారు. లక్ష్మిహృదయం పెనుతుఫానులో చిక్కుకొన్న 'నావ'లా అల్లల్లాడసాగింది. ముఖము తిరిగి పడబోయి అంతలోనే నిగ్రహించుకుంది.

రాజశేఖరం తనకొడుకుకు ఎక్కడ నిజం తెలిసిపోతుందోనని చెప్పడానికి వెనుదీస్తున్నాడు.

'అమ్మా నువ్వైనా చెప్పమ్మా! నామీద నీకు ప్రేమాభిమానాలువుంటే తప్పక చెప్పమ్మా!'

నిజంతెలిస్తే తనబాబు తనకెక్కడ దూరం అయిపోతాడోనని భయంతో, 'బాబూ! నానోటితో ఆ మాటలు చెప్పలేను బాబు. నన్నేమి అడగకు' అంటూ వారధిలేకుండా వచ్చేదుఃఖమును దిగమింగుకుంటూ పూజగదిలోనికి వెళ్ళిపోయింది.

సురేష్ మొండి పట్టుదలవలన రాజశేఖరంకు చెప్పక తప్పిందికాదు. రాజశేఖరం చెప్పనారంభించేడు.

◆ ◆ ◆ ◆

శాంతా! శాంతా! మనబాబు ఏడి?

'ఇదిగో నాన్నాలు ఇక్కడే వున్నాను' అంటూ నాలుగేళ్ళబాబు తండ్రిదగ్గరకు వచ్చేడు.

'అమ్మదొంగ ఇక్కడ వున్నావా? చూడు ఈ బొమ్మ ఎంతబాగుందో నీకే తీసికో!'

చాలా బాగుంది నాన్నాలు అంటూ బొమ్మ పట్టుకుని బాబు వీధిలోనికి పరుగెత్తాడు తోటిపిల్లలకు చూపించడానికి.

శాంతా! ఇదిగో జీతం అంటూ తను తెచ్చినడబ్బును భార్యకిచ్చేడు రవి.

శాంతా! ఎక్కడికి ప్రయాణం. మంచిచీర కట్టేవే! ఏమిటి విశేషం.

ఏం లేదండి. మన పక్కింటి లక్ష్మిగారింట్లో ఈ ం పేరంటం. మన అబ్బాయిని తీసుకొనిరమ్మని మరిమరి చెప్పింది. పాపం, పిల్లలంటే ప్రాణం. భగవంతుడు వారిపై చిన్నచూపు చూసేడు. ఆస్తి వుంది, అందం వుంది, అభిమానంగా చూచుకొనే భర్త వున్నాడు. కాని యిదొక్కటే లోటు. డాక్టర్లుకూడ చెప్పేశారు. మరి ఆమెకు పిల్లలు పుట్టరని. ఆమె బాధపడని రోజుండదు. సానుభూతి చూపడంతప్ప మరేం చేయగలం మనం.

శాంతా! నీది ఎంతమంచి హృదయం అని మనసులో సంతోషించేడు రవి.

ఉన్నట్టుండి రవి అకస్మాత్తుగా కారు ప్రమాదంలో మరణించేడు. అప్పులవాళ్ళు ఇల్లంతా స్వాధీనం చేసేసుకున్నారు.

తినడానికి తిండికూడ లేనిస్థితికి వచ్చేరు శాంతా, శాంతకొడుకు.

చెప్పడం ఆపి, రాజశేఖరం కొడుకు ముఖంలోనికి చూచేడు.

అప్పటికే సురేష్ముఖము గంభీరంగా మారిపోయి ముందుముందు ఏమి జరుగుతుందా అని ఆందోళన పడుతున్నట్లున్నది.

'చెప్పండి నాన్నగారూ! ఆపేశారేం. త్వరగా చెప్పండి.'

అలాగే బాబుఅంటూ మొదలుపెట్టేడు రాజశేఖరం.

'శాంతా! నీపిల్లడిని నాకు పెంపకము యియ్యకూడదూ? మేము పువ్వుల్లోపెట్టి బాగా చూసుకుంటాం' అంది లక్ష్మి.

శాంత చేసేదిలేక తనయింట్లో కొడుకువుంటే పస్తులుంటడమేకదా. ఎవరింట్లోనయినా వుండి సుఖపడితే చాలుననీ తనకొడుకును ఇయ్యలేక ఇయ్యలేక లక్ష్మి చేతుల్లో వుంచింది.

అంతా చెప్పడం పూర్తయ్యేక, 'ఆ శాంతకొడుకువే బాబు నువ్వు' అన్నాడు రాజశేఖరం.

'మరి ఆ శాంత, కాదు మా అమ్మ ఎక్కడవున్నది నాన్నగారూ.'

'ఆ శాంతే బాబు రోజూ మనింటికి ముష్టికివచ్చే ముసలిది.'

ఆ! అంటూ, నెత్తిన పిడుగు పడినట్లు అదిరిపడ్డాడు సురేష్. ఆ షాక్ నుండి తేరుకున్న సురేష్, అమ్మా! అమ్మా! అంటూ పిచ్చివాడిలా ఆస్పిటల్ వైపు పరుగెత్తాడు.

సురేష్ ఆస్పిటల్ కు వెళ్ళేసరికి ముసలిదాని ప్రాణాలు పోయేయి. కట్టె మాత్రమే వున్నది.

'సురేష్, అమ్మా నన్నువిడచి పరలోకానికి వెళ్ళిపోయేవా? నీవు బ్రతికినన్నాళ్ళు కష్టాలే అనుభవించేవు.

అమ్మా, నీవు నాకు అమ్మవని ఇన్నాళ్ళవరకు తెలియదు. ఇప్పుడే తెలిసిందమ్మా. కానీ ఏంలాభం. నేను నిజం తెలిసికొనేలోపలే నీవు ఏదో తెలియని దూర తీరాలకు వెళ్ళిపోయేవు. అయ్యో! నేనెంత పాపాత్ముడనమ్మా. నీ చల్లని ప్రేమను పొందలేకపోయేను. అయినా నువ్వు యిలాంటి కసాయివాళ్ళకు నన్ను ఎందుకిచ్చేవమ్మా. వాళ్లు తమ స్వార్థం చూసుకున్నారు. నీవు నన్ను విడువలేక, విడువలేక నాసుఖంకోసం వాళ్ళకు నన్ను ఇచ్చేశావు. ఆ విశ్వాసమైనా లేకుండా వారు నీవు ముష్టి ఎత్తుకుంటూవుంటే ముష్టయినా వెయ్యకుండా కసిరికొట్టేశేవారే. వారే హృదయంగలవారైతే పనిమనిషిగానైనా నిన్ను వుంచుకొందురు. వారికి హృదయం లేదమ్మా. నీవు రోజూ నన్ను చూచుటకొరకే మాయింటికి ఆవేళలో ముష్టికి వచ్చేదానవని ఇప్పుడే తెల్సుకున్నాను. అమ్మా మాతృప్రేమ మించినది యీప్రపంచంలో ఏదీ లేదు. దానికి వెలకట్టలేము. తల్లిలోని ఆత్మీయత, మమకారము ఏ త్యాగానికైనా దారితీస్తుంది. అమ్మా అని నిన్ను పిల్చుకునేయోగ్యత నాకు లేదు అంటూ దుఃఖించసాగేడు.

'బాబూ! నన్ను క్షమించుబాబు. ఆవిడ నీకు అమ్మయని తెలిస్తే నీవెక్కడ నాకు దూరమౌతావోనని నాలోనిమమత, అనురాగం నన్ను చెప్పకుండా బంధించివేసినై. నీవులేనిదే నేను బ్రతకలేను బాబు. ఇంతే ఇంతకన్నా ఆమెపై నాకేదురుద్దేశము లేదుబాబూ, నన్ను నమ్ము.'

'అవునుబాబూ! అమ్మచెప్పినదే నిజంబాబు.'

'ఆవిడ నాకు అమ్మయని తెలిసినంతమాత్రాన నీకు నేను దూరమైపోతానా అమ్మా. కన్నది ఆవిడ. పెంచినది నువ్వు. ఇద్దరిని సమానంగా చూసుకొందునే. ఎందుకిలా మమ్మల్ని విడదీసేవు.'

లక్ష్మికి దుఃఖము ఉబికిరాగా మరేమీ సమాధానము చెప్పలేకపోయింది.

అమ్మా నేను డాక్టర్నయివుండికూడ నిన్ను దక్కించుకోలేకపోయేను. నన్ను కన్నందుకు నీఋణం తీర్చుకోలేక పోయేనమ్మా. నిన్ను దక్కించుకోలేని నా డాక్టరు వృత్తి నాకెందుకమ్మా. రిజైన్ ఇచ్చేస్తాను. మరి ఆవృత్తి చేయను అంటూ పిచ్చిగా వాగసాగేడు.

'బాబూ! నీవు రాజీనామా ఇచ్చినంతమాత్రాన మీ అమ్మ ఆత్మ శాంతిస్తుందనుకున్నావా? నీకు మానవులకు సేవచేసి వారిచేత మన్ననలమ పొందినప్పుడే మీఅమ్మ ఆత్మకు శాంతి. కనుక నీవు మీఅమ్మపేరున ఒక డిస్పెన్సరి తెరచి ఉచితంగా అందరికి సేవచేయి. ఆసేవచేయుటలో ఆనందము, పరమార్థము ఉన్నాయి బాబూ' అని నచ్చచెప్పేడు రాజశేఖరం.

సురేష్ తల్లి దహనక్రియలు తానే స్వయంగా జరిపించి, ఆమరునాడే 'శాంతా డిస్పెన్సరి' అను పేరుతో ఒక ఆస్పిటల్‌ను ఓపెన్ చేసేడు.

(9వ పేజీ తరువాయి)

'నమస్కారమండీ!' అన్నాడు రాజా వినయంగా చేతులు జోడిస్తూ.

'చూడండి నాన్నా! ఆనాడు మీతో చెప్పానుగా ఇతన్నిగురించి. అతతే ఇతను. పేరు 'రాజా' అంది మణి.

'అలాగా! రానాయనా! ఇలావచ్చికూర్చో' అన్నారు ప్రకాశరావుగారు.

రాజా విజయసంపద ఆయన్నెక్కువ ఆకర్షించింది ఆనాటినుండి రాజా, నాగమణిలను చూస్తుంటే ప్రకాశరావుగారికి మనస్సులో ఒక కోరిక వుదయించింది. దాని ప్రకారం నడుచుకుందామని నిర్ణయించుకున్నారు. ఒక రోజు నాగమణి గదిలో ఏదో వెదుకుతూ ఒక పుస్తకం తెరిచారు, అందులో రాజా ఫొటో ఒకటి చిరునవ్వులు చిందిస్తూ కన్పించింది. ఇంకేం? వెదుకబోయిన తీగె కాళ్ళకే చుట్టుకుందన్నట్లు, ఫర్వాలేదు. నిశ్చింతగా నిద్రపోవచ్చుననుకొని, యధాప్రకారం ఫొటో అందులో వుంచేశారు. —(సశేషం)

(24వ పేజీ తరువాయి)

అనుభవించని సంతోషం ఆనాడు అనుభవిస్తున్నాడు. శరీరంలోని కోల్పోయినశక్తిని యొక్కసారిగా పొందినట్లు భావించేడు. జయాన్ని సూచిస్తూ ఎక్కడో జయగంటలు మ్రోగుతున్నాయి. అమితానందంతోయున్న తన కళ్లు యొక్కసారిగా చమర్చేయి.

'రాధ ..చంద్రం చేతులు కలిపేడు. భగవంతుని ధ్యానిస్తూ అత్తవేపు చూసేడు, అత్తకళ్ళనుండి నీళ్ళు కారేయి.

ఆనీళ్ళకి చిహ్నం ఏమిటి? అదే ఆనందబాష్పాలని తలంచేడు. వేను రవివేపుచూసి చిన్న చిరునవ్వు నవ్వాడు. తిరిగి దంపతులవైపుచూసి మనసారా దీవించేడు. అమితోత్సాహంతో యూగిసలాడుతున్న హృదయంలో

Edited and Published by A. N. Ragavachar, No. 6-B. Murugesamudali Street, Madras-1
Printed by R. Bakthavachalu Bharathamatha Press No. 39, Anderson St, Madras-1